www.vaarthavedhikasurya.com
RNI: TGTEL/25/A0305
SCAN ME

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 259 | మంగళవారం | 01, జూన్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి



## తెలంగాణ బిజెపి సారథిగా
# రామచంద్రరావు

- విధేయత..సీనియారిటికే ప్రాధన్యం
- అందరినీ కలుపుకుని పోతానని వెల్లడి
- ప్రత్యక్ష ఎన్నికే మేలంటున్న రాజాసింగ్

**హైదరాబాద్, జూన్30 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ఈ పదవికి మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేరు ఖరారైంది. ఈ మేరకు నామినేషన్ వేయాలని పార్టీ అధిష్ఠానం ఆయన్ను ఆదేశించింది. మధ్యాహ్నం 2 గంటలకు రామచందర్‌రావు నామినేషన్ దాఖలు చేసారు. రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు ఎవరికి అప్పగించాలన్న విషయంపై భాజపా అగ్రనేతలు తీవ్ర కసరత్తు చేశారు. ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేర్లు బలంగా వినిపించాయి. ఈ క్రమంలో రామచందర్‌రావు పేరును ఖరారు చేశారు. ఆరెస్సెస్‌తో పాటు కొందరు సీనియర్ నేతలు ఆయన పేరును బలంగా ప్రతిపాదించినట్లు తెలిసింది. అధికార కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం, పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలను కొత్త అధ్యక్షుని ఎంపికలో పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఇకపోతే గత 40 ఏళ్లుగా పార్టీలో రామచంద్రరావు వివిధ హోదాల్లో పనిచేశారు. విద్యార్థి పరిషత్ నాయకుడిగా, లాయర్‌గా సేవలు అందించారు. ముందునుంచి పార్టీలో ఉంటూ సేవ చేసిన కారణంగా ఆయనను అధ్యక్ష పదవి వరించింది. అంతా కలిసికట్టుగా ముందుకెళ్తాం అని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు తెలిపారు. బిజెపి పార్టీలో ఆధిపత్య పోరు లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివాద రహితుడుగా అవకాశం ఇచ్చిందని, 40 ఏళ్లుగా పార్టీకి చేస్తున్న



సేవను అధిష్టానం గుర్తించిందని తెలియజేశారు. ఇప్పటికే ఆశావాహుల్లో అనేక మంది పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నారు. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. మిగతా 2లో..

## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో
# భారీ పేలుడు

### పాశమైలారం పేలుడు ఘటన.. 37 మంది మృతి

- వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
- వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స



**హైదరాబాద్, జూన్30 (వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీలో సోమవారం జరిగిన భారీ పేలుడు పెను విషాదాన్ని మిగిల్చింది. రాష్ట్ర చరిత్రలో అతిపెద్దదిగా నిలిచిన ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 37 మంది మరణించారు. మరో 35 మంది వివిధ దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉండగా, మరో 20 మంది కార్మికుల జాడలేదు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కాగా, మృతుల్లో ఇప్పటివరకు నాలుగురిని మాత్రమే గుర్తించగలిగారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సోమవారం రాత్రి ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలిగింది. అయితే ఉదయం కాస్త తెరిపినివ్వడంతో మళ్లి రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ ప్రమాదంలో ప్లాంట్ మేనేజర్ ఎల్ఎన్ గోవన్ కూడా మృతిచెందారు. నాలుగు నెలలుగా విధులకు దూరంగా ఉన్న గోవన్ 2 రోజుల నుంచే వస్తున్నారు. కంపెనీకి వచ్చి వాహనం దిగి అడ్మినిస్ట్రేషన్ భవనంలోకి వెళ్తుండగానే పేలుడు సంభవించి దూరాన ఎగిరిపడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు.

**100 మీటర్ల ఎత్తుకు ఎగిసిపడ్డ మంటలు**

సిగాచి పరిశ్రమలోని మైక్రో క్రిస్టల్ సెల్యులోజ్ డ్రయింగ్ యూనిట్‌లో సోమవారం ఉదయం 9.18 గంటలకు మై భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి 100 మీటర్ల ఎత్తుకు మంటలు ఎగిసిపడ్డాయి. రెండు కిలోమీటర్ల దాకా పేలుడు శబ్దం వినిపించింది. ఒక్కసారిగా భూకంపం వచ్చిందేమోనని పాశమైలారం గ్రామస్థులు ఉలిక్కిపడ్డారు. మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటైన సిగాచి ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మిగతా 2లో..

## పాశమైలారం ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి ఆదేశం

**హైదరాబాద్, జూన్30 (వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో పేలుడు ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ మిగతా 2లో..

## పాశమైలారం వద్ద ఉద్రిక్తత

- తమవారి ఆచూకీ చెప్పాలని పలువురు డిమాండ్
- పరిశ్రమలోకి చొచ్చుకు వెళ్లేందుకు యత్నం
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి..ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- ఘటనపై పవన్, లోకేశ్ దిగ్భ్రాంతి



**సంగారెడ్డి,జూన్ 30(వార్త వేదిక సూర్య):** పాశమైలారంలోని రసాయన పరిశ్రమలో పేలుడు సంభవించి 12 మంది చనిపోయారు. ఈ నేపథ్యంలో ఆ పరిశ్రమ వద్ద ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు పలువురు కార్మికులు ఇంకా పరిశ్రమలోనే మిగతా 2లో..

## బీజేపీకి రాజాసింగ్ గుడ్‌బై

- పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా.. కిషన్‌రెడ్డికి రాజీనామా లేఖ అందజేత
- నన్ను నామినేషన్ వేయనివ్వలేదు
- అధ్యక్షుడి ఎన్నికపై క్యాడర్‌లో నిరాశ
- హిందుత్వకు కట్టుబడిఉంటా: రాజాసింగ్



**హైదరాబాద్, జూన్30 (వార్త వేదిక సూర్య):** బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి సోమవారం పార్టీ కార్యాలయంలో స్వయంగా అందజేశారు. పార్టీకి రాజీనామా చేసినందున ఎమ్మెల్యేగా తనను అనర్హుడిగా ప్రకటించాలంటూ స్పీకర్‌కు లేఖ రాయాలని కిషన్‌రెడ్డిని కోరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అధ్యక్ష పదవికి తాను కూడా నామినేషన్ వేస్తానని రెండు రోజుల క్రితమే ప్రకటించిన రాజాసింగ్.. ఈ మేరకు సోమవారం రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. అయితే తనకు మద్దతిచ్చే వారిని 'పదవిలో ఉంటారా? సస్పెండ్ చేయాలా?' అంటూ కొందరు బెదిరించారని, తద్వారా నామినేషన్ వేయకుండా తనను అడ్డుకున్నారని ఆరోపించారు. రాజీనామా అనంతరం రాజాసింగ్ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ సంస్థాగత నియమావళి ప్రకారం తన అభ్యర్థిత్వానికి మద్దతిచ్చేందుకు 10 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిద్ధమయ్యారని, ముగ్గురు సంతకాలు చేశారని తెలిపారు. బెదిరింపుల కారణంగా మిగిలిన వారు సంతకాలు చేయలేదని మిగతా 2లో..

## మరోమారు ప్రధాని మోడీ విదేశీ యానం

- బ్రెజిల్‌లో బ్రిక్స్ సదస్సుకు హాజరు
- 2 నుంచి ఘనా తదితర దేశాల్లో పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ, జూన్30 (వార్త వేదిక సూర్య):** ప్రధాని నరేంద్ర మోదీ ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. జులై 2 నుంచి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాల్లో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి వెల్లడించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారని తెలిపారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తున్న ప్రధాని.. ఈ నేపథ్యంలో గ్లోబల్ సౌత్‌లోని పలు కీలక దేశాలతో భారత్ సంబంధాలను విస్తరించడమే లక్ష్యంగా తన పర్యటన కొనసాగించనున్నారు. దీంతో గత 11 ఏళ్లలో మోదీ అత్యంత మిగతా 2లో..





## బిసిలంటేనే కాంగ్రెస్ పార్టీ

- సిఎం రెడ్డి అయితే..అధ్యక్షుడు బిసి
- బిజెపి బిసిలను వంచించిందన్న పొన్నం

**హైదరాబాద్,జూన్ 30(వార్త వేదిక సూర్య):** బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకని మరోసారి నిరూపించుకుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముగ్గురు బీసీ ఎంపీలు ఉన్నా.. అలాగే అనేకమంది బీసీ సీనియర్ నేతలు ఉన్నా సరే.., అలాగే బీజేపీ మిగతా 2లో..



## బనకచర్లకు అనుమతులు
# ఇవ్వలేం..

- పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించండి
- ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు ఉన్నాయి
- కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం

**న్యూఢిల్లీ,జూన్30(వార్తవేదికసూర్య):** పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ మిగతా 2లో..

## దేశానికి రోల్‌మోడల్‌గా
# తెలంగాణ అంగన్‌వాడీలు...


- పౌష్టికాహారం.. బోధనలో అగ్రగామిలా ఉండేలా కార్యాచరణ
- తల్లిదండ్రులకు భరోసా కల్పించేలా ఉద్యోగుల వేతనాల నుంచి వాటా
- రవాణా, దేవాదాయ, ఐటీ సహా వివిధ శాఖల్లో ట్రాన్స్‌జెండర్ల సేవలు
- దివ్యాంగులకు మరింత అండగా ప్రభుత్వం...
- సంక్షేమ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూన్ 30(వార్త వేదిక సూర్య):** తెలంగాణ అంగన్‌వాడీలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచేలా తీర్చిదిద్దాలని.. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు అయిదేళ్ల వరకు వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించి నేరుగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేలా చూడాలని సీఎం సూచించారు. మిగతా 2లో..

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

- క్షతగాత్రులకు హరీష్ రావు పరామర్శ
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్



**హైదరాబాద్,జూన్ 30(వార్త వేదిక సూర్య):** పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతోనే పాశమైలారం ప్రమాదం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ధ్వజమెత్తారు. పాశమైలారం పరిశ్రమ పేలుడు ఘటనపై మాజీ మంత్రి, హరీష్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నేపాశమైలారం పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదంలో గాయపడిన వారిని హరీష్ రావుతో పాటు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావు కలిసి పటాన్ చెరులోని ధ్రువ ఆసుపత్రిని సందర్శించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## తెలంగాణ బిజెపి సారథిగా రామచంద్రరావు

(మొదటి పేజీ తరువాయి)

అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు వెల్లడించారు. ఇక తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికకు సంబంధించి ఆదివారం నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ కేంద్రమంత్రి శోభా కరండ్లజే సమక్షంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. రామచందర్‌రావు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీ నారాయణ స్వీకరించనున్నారు. పార్టీ విధేయుడిగా, సౌమ్యుడిగా గుర్తింపు పొందిన రామచందర్ రావుకే సంఘ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. మంగళవారం రామచందర్ రావు పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇదిలావుంటే గోషామహల్ ఎ÷–మెల్యే రాజాసింగ్ మరోమరు సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో భాజపా అధ్యక్షుడి నియామకంపై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలి. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం. తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలి' అని రాజాసింగ్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. ప్రమాదం జరిగి ఐదు గంటలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 150 మంది వరకు కార్మికులు ఉన్నారని, అయితే ఇప్పటివరకు 60 మంది ఆచూకీ



లభించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అస్పత్రిలో 11 మంది గాయపడిన వారు చికిత్స పొందుతుండగా.. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందన్నారు. వెంటనే మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని.. దీనికోసం జిల్లాకు చెందిన ఎస్పీ, కలెక్టర్ లను ఫోన్ ద్వారా సంప్రదించి.. పరిస్థితి విషమంగా ఉన్న వారిని హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అంతేకాకుండా, ఈ ఘటనలో మరణించిన కార్మిక కుటుంబాలకు తక్షణమే రూ. కోటి ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.50 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు తమ బంధువుల ఆచూకీ లేక ఆందోళనకు గురవుతున్నాయని తెలిపారు.

## మరోమారు ప్రధాని మోడీ విదేశీ యానం

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘమైన దౌత్య పర్యటనల్లో ఇదీ ఒకటి కానుంది. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించి.. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారంపై భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఉన్న అవకాశాలపై నేతలిద్దరూ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. జులై 9 వరకు కొనసాగే ఎనిమిది రోజుల పర్యటనలో ప్రధాని రెండు ఖండాలను కవర్ చేయనున్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒకేసారి ఐదు దేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి. 2016లో ఆయన అమెరికా, మెక్సికో, స్విట్జర్లాండ్, ఆఫ్గానిస్థాన్, ఖతార్‌లో ఒకేసారి పర్యటించారు. అలాగే, 2015 జులైలో ఆయన ఎనిమిది రోజుల పాటు ఆరు దేశాల్లో పర్యటించారు. ఆ సమయంలో రష్యాతో పాటు మధ్య ఆసియా దేశాల్లో మోదీ పర్యటన కొనసాగింది.

ఇకపోతే.. ఈసారి జరగనున్న సుదీర్ఘ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఘనాలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటన సందర్భంగా మోదీ.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించనున్నారు. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారం తదితర అంశాలపై ఆ దేశాధ్యక్షుడితో చర్చిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. అనంతరం ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగోలలో జులై 3, 4 తేదీల్లో పర్యటించనున్నారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అనంతరం జులై 4న అ÷–జ్గ÷ంటీనాకు వెళ్లనున్న ప్రధాని మోదీ.. 5వ తేదీ వరకు అక్కడే పర్యటిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే అంశంపై అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో విస్తృత చర్చలు జరుపుతారు. ప్రధాని ద్వైపాక్షిక పర్యటన భారత్, అ÷–జ్గ÷ంటీనా మధ్య బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అనంతరం బ్రెజిల్‌లో 5నుంచి 8వ తేదీ వరకు ప్రధాని మోదీ పర్యటిస్తారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొని ప్రపంచంలో పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకోనున్నారు. ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి భద్రతలు, కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా ఉపయోగించడం, వాతావరణం, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలతో పాటు పలు కీలక అంశాలను ప్రస్తావించే వకాశం ఉంది. అలాగే, ఈ సదస్సు నేపథ్యంలోనే పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అనంతరం 9న నమీబియాకు వెళ్లి.. ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. నమీబియా పార్లమెంటులోనూ ప్రధాని ప్రసంగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## పాశమైలారం ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

పేలుడు సంభవించిన వెంటనే వివరాలు ఆరా తీసారు. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడి పలువురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పదిమిది మంది కార్మికులు మృతి చెందారు. ఘటనాస్థలంలో ఐదుగురు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. దీంతో క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించాలని సిఎం ఆదేశించారు.

## పాశమైలారం వద్ద ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి. తమ వారి ఆచూకీ తెలపాలంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పరిశ్రమలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఆ క్రమంలో పోలీసులు, కుటుంబ సభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఘటన స్థలి వద్ద కుటుంబాల రోదనలు మిన్నంటాయి. మరోవైపు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. అయితే గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగసిపడ్డాయి. దీంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఐదుగురు ఘటన స్థలంలోనే మృతి చెందగా.. మరో 8 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. భారీ పేలుడు సంభవించడంతో.. ఆ పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డారు. పేలుడు ధాటికి మూడంతస్తుల భవనం కూలిపోయింది. మరో భవనం బీటలు వారింది. ఇంకోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. . క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు.. ఈ పరిశ్రమ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఈ ఘటనపై ప్రధాని మోదీతోపాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారుఈ ఘటనలో పలువురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు.

## దేశానికి రోల్‌మోడల్‌గా తెలంగాణ అంగన్‌వాడీలు...

(మొదటి పేజీ తరువాయి)

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖలపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీలకు నూతన భవనాలు నిర్మించే విషయంలో అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని, పిల్లల అవసరాలకు తగినట్లు కంటైనర్లతో డిజైన్ చేయించే అంశాన్ని అధ్యయనం చేయించాలని సీఎం పేర్కొన్నారు. సోలార్ ప్లేట్లు, బ్యాటరీ బ్యాకప్‌తో కంటైనర్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తే తక్కువ వ్యయం, ఎక్కువ సౌకర్యం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు.

ఈ అంశంపై ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉన్న కంటైనర్ కేంద్రాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని ప్రతి పిల్లవానికి పౌష్టికాహారం అందించాలని.. ఇందుకు ఎన్జీవోల సేవలు వినియోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బాలామృతం ప్లస్‌ను పెద్ద మొత్తంలో ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. కర్ణాటకలో జొన్న రొట్టెలను వినియోగిస్తున్నారని, పౌష్టికా హార నిపుణులతో చర్చించి వాటిని మహిళా సంఘాలతో పిల్లలకు అందించే అంశంపైనా దృష్టిసారించాలని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం అందజేత, అంగన్‌వాడీల పర్య వేక్షణ, నిర్వహణపై వంద రోజుల కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం విషయంలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు కలిసి పని చేయాలని సీఎం అన్నారు. అనాథ పిల్లలకు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం కల్పిస్తున్నారని, అదే సమయంలో ఏటీసీల్లోనూ వాళ్లకు ప్రవేశాలు కల్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. మన పిల్లలను సింగపూర్‌లోని నైపుణ్య శిక్షణ కేంద్రాలకు పంపే ఒప్పందం చేసుకున్నామని, అక్కడకు పంపే వారిలో అనాథ పిల్లలకు చోటు కల్పించాలని సీఎం ఆదేశించారు. ఔటర్ రింగు రోడ్డు పరిధిలోని మురికివాడలు, వలస కార్మికులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని పిల్లల కోసం మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నిర్దేశిత సమయంలో అక్కడి పిల్లలకు ఆయా వాహనాల ద్వారా పౌష్టికాహారం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. విశ్రాంత ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు ఆయా పిల్లలకు బోధన చేసేందుకు ఆసక్తి చూపితే అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. తెలంగాణ ఫుడ్స్, విజయా డెయిరీ ఉత్పత్తులను అంగన్‌వాడీలకు అందేలా చూడాలని సీఎం అన్నారు..

### వృద్ధులకు భరోసా....

ఉద్యోగాలు చేస్తున్న పలువురు తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని, అటువంటి వృద్ధులకు ప్రభుత్వం అండగా నిలవాల్సి ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల వేతనాల నుంచి నేరుగా వారి తల్లిదండ్రులకు ఖాతాలకు 10-15 శాతం జమ అయ్యే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. అస్సాంలో ఇప్పటికే అటువంటి పథకం అమలవుతోందని.. ఇతర రాష్ట్రాల్లో ఇంకా అటువంటివి ఏవైనా ఉంటే పరిశీలించి ఒక నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ట్రాన్స్‌జెండర్లకు ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో అవకాశం కల్పించామని....వారి సేవలను రవాణా, దేవాదాయ శాఖ, వైద్యారోగ్య శాఖలతో పాటు ఐటీ, ఇతర కంపెనీల సేవల్లో వినియోగించుకునేలా చూడాలని సీఎం ఆదేశించారు..

### తెలంగాణ రైజింగ్‌లో..

తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంట్‌లో చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై విధానాలు రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దివ్యాంగుల మధ్య వివాహాలు, వివిధ పథకాల్లో దివ్యాంగులకు ప్రోత్సాహకాలు కల్పించే విషయంపై అధ్యయం చేసి వచ్చే క్యాబినెట్ సమావేశం నాటికి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన, మైనారిటీ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలు, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖ డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలంటేనే కాంగ్రెస్ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్నవారికి అధ్యక్ష పదవి ఇవ్వలేదని మండిపడ్డారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడుని కూడా బీసీలకు ఇవ్వలేదని ఆగ్రహించారు. తాజాగా మంత్రి బీసీల విషయమై స్పందిస్తూ.. బీసీల గురించి చర్చను లేవనెత్తారు. అంతే కాకుండా ఆయన బీజేపీ ఓ ఫ్యూడల్ పార్టీ అన్నారు. బీజేపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరగలేదు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వెయ్యని వ్వకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారని అన్నారు. బీజేపీలో బీసీలకు అన్యాయం జరుగుతుందని మీ పార్టీ నాయకులే వాపోతున్నారు..

దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెప్తుందని ప్రశ్నించారు. ఇకపోతే, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ.. ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే, టీపీసీసీ అధ్యక్షుడిని బీసీని చేసుకున్నామన్నారు. మేము ఒకవైపు కులగణన చేసుకొని బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకుపోతుంటే.. బీజేపీ మరోసారి బీసీల గొంతు కోసిందని ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల కోసం నినాదాన్ని ఎత్తుకున్నారన్నారు. తెలంగాణలో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరిగేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అంటూ తెలియచేశారు. గతంలో బీజేపీ అధ్యక్షుడు బీసీ నేత బండి సంజయ్ ఉంటే ఎన్నికల సమయంలో ఆయనను తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేసారని గుర్తు చేశారు.

## బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం..

(మొదటి పేజీ తరువాయి)

నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయపడింది. బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయపడింది.

ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది. కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చాలా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. వెంటనే ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి ఫిర్యాదులు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది.

బనకచర్ల ప్రాజెక్ట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యునల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. బనకచర్ల ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.

## బీజేపీకి రాజాసింగ్ గుడ్‌బై

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఎంతో మంది అర్హులైన నాయకులు ఉన్నా రాంచందర్‌రావును పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలనుకోవడం క్యాడర్‌ను నిరాశకు గురి చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్న సందర్భంలో ఈ నిర్ణయం ఎన్నో అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. కొంతమంది ముఖ్యనేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం జాతీయ నాయకత్వాన్ని తప్పుదోవ పట్టించారన్నారు.

### మీకో దండం.. మీ పార్టీకో దండం..

"రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నా.. రావొద్దని కోరుకునే కొంతమంది పెద్దలు పార్టీలో జమ అయ్యారు. ఆ ఆకాంక్ష వారికే లేనప్పుడు మేమెంత కష్టపడ్డా లాభం లేదు. అందుకే అయ్యా మీకో దండం.. మీ పార్టీకో దండమని చెప్పాను" అని రాజాసింగ్ వివరించారు. పార్టీలో తాను 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని రాజీనామా లేఖలో పేర్కొన్నారు. తనతోపాటు తన కుటుంబం మొత్తం ఉగ్రవాదులకు టార్గెట్‌గా ఉందన్నారు. తాను బీజేపీకి రాజీనామా చేసినా.. హిందుత్వ సిద్ధాంతానికి మాత్రం కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.

కాగా, రాజాసింగ్‌ను బుజ్జగిం చేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రయత్నించినా.. తన నిర్ణయంలో మార్పులేదని చెప్పి వెళ్లిపోయారు. రాజాసింగ్ రాజీనామాపై స్పందించేందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నిరాకరించారు. అయితే ఆయన రాజీనామా లేఖను కిషన్‌రెడ్డి జాతీయ నాయకత్వానికి నివేదించనున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ తెలిపారు. రాజాసింగ్ అభ్యర్థిత్వానికి పది మంది కూడా రాలేదని, అందుకే పార్టీని బద్‌నాం చేసి వెళ్లిపోయారని ఆరోపించారు. కాగా, పార్టీ నియమావళికి అనుగుణంగా అధ్యక్ష ఎన్నిక జరుగుతోందని బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు.

### అప్పుడు సస్పెన్షన్.. ఇప్పుడు రాజీనామా

బీజేపీలో రాజాసింగ్ రూటే సెపరేటు అన్నట్లుగా ఉంటుంది. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా సొంత అభిప్రాయాలు వ్యక్తపరుస్తుంటారు. పరోక్షంగా సీనియర్ నాయకులపైనే విమర్శలు చేస్తుంటారు. గతంలో కిషన్‌రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇద్దరి మధ్య పొసగలేదు. దీంతో ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయానికి రానని భీష్మించుకున్నారు. బండి సంజయ్‌ను అధ్యక్షుడిగా నియమించేంత వరకు పార్టీ ఆఫీసులోకి రాలేదు. పలుమార్లు రాష్ట్ర అధ్యక్షుడు, పార్టీ తీసుకున్న నిర్ణయాలను రాజాసింగ్ తప్పుబట్టారు. కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తన సూచించిన వారికి టికెట్ ఇవ్వలేదని ఆగ్రహించారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కూడా పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఎన్నికల ప్రచారానికీ దూరంగా ఉన్నారు. ఓ వర్గం వారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో పార్టీ ఆయనను సస్పెండ్ చేసింది. 14 నెలలపాటు పార్టీకి దూరంగా ఉంచింది. చివరికి ఎన్నికల టికెట్ కేటాయింపు సమయంలో సస్పెన్స్‌ను ఎత్తివేసి టికెట్ కేటాయించింది. తిరిగి ఎమ్మెల్యేగా గెలిచాక కూడా రాజాసింగ్ తీరు మారలేదు. సీనియర్లపై విమర్శలు ఆపలేదు. ఈ క్రమంలోనే రాష్ట్ర అధ్యక్ష పదవిపైనా కన్నేశారు. అది నెరవేరే అవకాశం కనిపించకపోవడం, రాష్ట్ర నాయకత్వం నిర్ణయం రుచించకపోవడంతో పార్టీకి రాజీనామా చేశారు.

## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీ, మైక్రో క్రిస్టల్ సెల్యులోజ్‌ను తయారు చేస్తుంది. కాగా సోమవారం ఉదయం షిఫ్ట్‌కు కంపెనీలోకి 118 మంది కార్మికులు డ్యూటీకి వచ్చారు. వీరితోపాటు అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది 32 మంది, సెక్యూరిటీ సిబ్బంది ముగ్గురు డ్యూటీలో ఉన్నారు. అందరూ విధుల్లో ఉండగా ఒక్కసారిగా భారీ విస్ఫోటనం జరిగింది. కంపెనీలో రియాక్టర్లు పేలడంతో వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు అనుమానాలున్నాయి. రియాక్టర్ల పేలుడు ధాటికి కంపెనీలో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. కంపెనీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌తో పాటు పక్కనే ఉన్న మూడంతస్థుల అడ్మినిస్ట్రేషన్ భవనం కుప్పకూలింది. పేలుడు సమయంలో 700 నుంచి 800 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందని అధికారులు అంచనావేస్తున్నారు.

మంటలు చెలరేగటంతో కంపెనీ నలువైపులా పొగ కమ్ముకున్నది. చాలామంది కార్మికులు మంటల్లో చిక్కుకుపోయి, భవనం శిథిలాల కింద పడి చనిపోయారు. కొందరు పరుగులు తీసి ప్రమాదం నుంచి బయటపడ్డారు. అడ్మినిస్ట్రేషన్ భవనంలో పనిచేస్తున్న సిబ్బంది, అధికారులు చనిపోయినట్లు తెలుస్తున్నది.

### నేడు సీఎం రాక

సిగాచి పరిశ్రమను సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం పరిశీలించనున్నారు. ఉదయం 10 గంటలకు మంత్రులు శ్రీధర్‌బాబు, జిల్లా మంత్రి దామోదర, ఇన్‌చార్జి మంత్రి వివేక్‌తో కలిసి ఘటనా స్థలం వద్దకు వెళ్లనున్నారు. ధ్రువ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తారు.













## జిహెచ్ఎంసి స్పోర్ట్స్ విభాగంలో బహుమతులు అందుకున్న కార్పొరేటర్ వనం సంగీత యాదవ్

**సికింద్రాబాద్,జూన్ 30 (వార్తా వేదిక సూర్య):** సోమవారం ఆల్ ఇండియా ఓపెన్ ఫైడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ 2925 లో భాగంగా జిహెచ్ఎంసి స్పోర్ట్స్ విభాగంలో క్రీడా కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత యాదవ్ లెమన్ %ఒ% స్పూన్ లో మొదటి బహుమతి, టెన్ని కాయాడ్ లో రెండోవ బహుమతి, మ్యూజికల్ చైర్ లో మూడోవ బహుమతి అందుకున్నారు. అక్కడ ఉన్న పలువురు నేతలు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

**- డిఈఓ రాధాకృష్ణ**

**పెద్ద శంకరంపేట, జూన్ 30 (వార్తా వేదిక సూర్య):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూసాపేట ప్రధానోపాధ్యాయులు శ్రీ నీలకంటి విజయకుమార్ పదవి విరమణ అభినందన సభకు హాజరైన జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ మాట్లాడుతూ, నీలకంటి విజయకుమార్ సార్ సుమారు 40



సంవత్సరాల పాటు ఉపాధ్యాయలుగా ఎందరో విద్యార్థులను ప్రయోజకలుగా తీర్చిదిద్దారని, అదేవిధంగా ప్రధానోపాధ్యాయులుగా, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా, మండల నోడల్ ఆఫీసర్‌గా పలు రకాల విధులను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి. వెంకటేశం. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి వివిధ సంఘాల నాయకులు, మండల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి..**

**పెద్ద శంకరంపేట, జూన్ 30 (వార్తా వేదిక సూర్య):** సమాజంలో ప్రతి ఒక్కరు పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం లో ఆయన



పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పౌర హక్కులకు భంగం కలిగించడం చట్టరీత్యా నేరం అన్నారు.. గ్రామాలలో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్.. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన విద్యార్థులు

**నల్లగొండ,జూన్ 30 (వార్తా వేదిక సూర్య):** బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుకుంటున్న నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పెండింగులో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని విద్యార్థులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. విద్యార్థులకు బుక్స్, స్కూల్ యూనిఫామ్ ఇవ్వలేమని, ప్రైవేటు స్కూల్స్ యజమానులు చెబుతున్నారని వాపోయారు. విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.



# శ్రీరామకృష్ణాపురంపురంలో ఘనంగా ముగిసిన శ్రీ జగన్నాథ రథయాత్ర

**ఎల్ బి నగర్, జూన్ 30 (వార్తా వేదిక సూర్య):** ఆర్ కె పురం డివిజన్ లోని శ్రీరామ కృష్ణాపురం ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు, సరూర్‌నగర్ కో- ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, ఇస్కాన్ అబిడ్స్ ఆధ్వర్యంలో శ్రీనివాస ప్రభూజీ, నర్సింహరావు ప్రభూజీ ల నేతృత్వంలో శ్రీ జగన్నాథ రథయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ దత్తేశ్వరానంద భారతి స్వామి, తదుపరి ఉత్తరాధికారి శ్రీ కుర్తాళ పీఠం సమక్షంలో దీపారాధన నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ఈ రథయాత్ర శ్రీ రామకృష్ణాపురం నుండి ప్రారంభమై, శ్రీ ప్రతంగిరా దేవి ఆలయం, వారాహి ప్రత్యంగిరా దేవి ఆలయం, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ సాయిబాబా ఆలయం, శ్రీ అష్టలక్ష్మి ఆలయాలను సందర్శించి వాసవి కాలనీ ఆధ్యాత్మిక కేంద్రం వరకు వేడుకగా సాగింది. వేలాది మంది భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని వైభవోపేతంగా మార్చారు. ఆయా కాలనీలోని వీధులన్నీ




ఆధ్యాత్మికతతో నిండిపోయి పండుగ వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్యపాత్ర పోషించిన చిలుక మధుర ఉపేందర్ రెడ్డి సహకారం అమూల్యమైందన్నారు.

శ్రీ రామ కృష్ణపురంలో సనాతన ధర్మ ప్రచారం అభినందనీయమని పేర్కొని శ్రీ జగన్నాథుని రథయాత్ర ఆధ్యాత్మికంగా ఎంత గొప్పదో విశేషంగా వివరించారు. ఈ పుణ్య కార్యక్రమంలో కార్పోరేటర్ రాధ ధీరజ్ రెడ్డి, పున్న గణేష్ నిర్మల, రాజశ్రీ రామారావు, వెంకటేశ్వర్లు, గణేష్, రాజేశ్, అన్నపూర్ణ, భాస్కర్, నరహరిరావు, గణేశ్ బాబు, శ్రవణ్, కిరణ్ కుమార్, హరీష్, శ్రీనివాసరావు, భరత్, మల్లేష్, సాయికుమార్, రమేష్ బాబు, వంశీ, మునిపల్లె శ్రీనివాస్, నీలిమ, రాధ, విజయ లక్ష్మీ, సుజాత, స్వర్ణలత, స్వప్న, అర్చన, రాణి, శకుంతల, పుష్ప, మాధవి, సరిత, శారద, విద్యారెడ్డి, లలిత తదితరులు పాల్గొన్నారు.ల

# ఉద్యోగ విరమణ అనంతరం ప్రజా సేవలో గడపాలి : సిఐటియు

**నల్లగొండ,జూన్ 30 (వార్తా వేదిక సూర్య):** ఆర్టీసీ డ్రైవర్ గా గత 32 సంవత్సరాలు విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన రావుల నరసింహ ఇకనుండి ప్రజాసేవలో గడపాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం ,ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్యలు కోరారు. సోమవారం నల్లగొండ ఆర్టీసీ డిపోలో జరిగిన ఉద్యోగ విరమణ సన్మాన సభలో వారు మాట్లాడుతూ..

కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామంలో జన్మించి ఆర్టీసీలో డ్రైవర్ గా నియామకం పొందిన రావుల నరసింహ ఆర్టీసీ పరిరక్షణ కోసం కార్మికుల సంక్షేమం కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాలలో ఉత్సాహంగా పాటలు పాడుతూ పాల్గొన్నారని అన్నారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ



విరమణ సహజమని అన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత ప్రతి ఒక్కరు ప్రజాసేవలో గడపాలని అన్నారు కామ్రేడ్ రావుల నరసింహ కు ఉద్యోగానికి మాత్రమే విరమణ అని ఉద్యమాలకు కాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే ప్రజా పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీలో నూతన పిఆర్సి పెండింగ్ డీఏలు పని ఒత్తిడి తగ్గింపు కోసం జరుగుతున్న పోరాటాలలో ఆర్టీసీ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కె ఎస్ రెడ్డి, రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ, ఉపాధ్యక్షులు కే శ్యాంసుందర్, డిపో కార్యదర్శి మహమ్మద్ గులాం రసూల్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, కోట్ల అశోక్ రెడ్డి, రావుల నరసింహ భార్య భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో బండా వెంకటేశ్వర రెడ్డి చేసిన సేవలు ఎనలేనివి

**పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ తిరుపతయ్య**

**నల్లగొండ,జూన్ 30 (వార్తా వేదిక సూర్య):** పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో బండా వెంకటేశ్వర రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ తిరుపతయ్య అన్నారు. సోమవారం పంచాయతీరాజ్ శాఖలో 41 సంవత్సరాలు సేవ చేసి డిప్యూటీ ఈ ఈ గా పదవి విరమణ పొందిన వెంకటేశ్వర రెడ్డి సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా పంచాయతీరాజ్ శాఖలో ఎలాంటి మచ్చ లేకుండా వెంకటేశ్వర రెడ్డి చేసిన సేవలు మరువ లేనివని అన్నారు. అనంతరం వెంకటేశ్వర రెడ్డి విజిత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరెడ్డి,రిటైర్డ్ ఎస్ ఇ దయాకర్ రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ ఇ ఇ తేరా భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు దీపక్ వినోద్ రఘుపతి గిరిధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులుబుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ గుమ్మల మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, జిల్లా పరిషత్ మినిస్ట్రీస్ ఉద్యోగుల సంఘం నాయకులు సత్యనారాయణ రెడ్డి, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.







# చైతన్యపురిలో అగ్నిప్రమాదం

**న్యూ మారుతి నగర్ కాలనీలో ఘటన**

**షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం**

**రెండు లక్షల ఆస్తి నష్టం తప్పిన ప్రాణాపాయం**

**ఎల్ బి నగర్, జూన్ 30(వార్త వేదిక సూర్య):** చైతన్య పురి పోలీసు స్టేషన్ పరిధి న్యూ మారుతి నగర్ కాలనీలో నివాసం ఉండే శ్రీనివాస్ ఇంట్లో సోమవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ సంభవించింది. వెంటనే మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రెండు లక్షల రూపాయల విలువ చేసే గృహోపకారణాలు అగ్నికి అహుతయ్యాయి. ఈప్రమాదంలో శ్రీనివాస్ కుమారుడు ప్రణవ్ (22 ) కు గాయాలు కావడంతో వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.



సమాచారం అందుకున్న పోలీసులు, హైడ్రా, అగ్నిమపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలు వ్యాపించకుండా అదుపుచేసారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. సమాచారం అందుకున్న ఐదు నిమిషాల్లోనే ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ అధికారి శ్రీధర్ తన బృందంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. సంఘటన స్థలానికి స్థానిక కార్పొరేటర్ రంగా నరసింహ గుప్త చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. జరిగిన నష్టం పై సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేయిస్తానని హామీ ఇచ్చారు.

# అనిత నగర్ కాలనీవాసులతో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూన్ 30 (వార్తా వేదిక సూర్య):** మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని అనిత నగర్ నందు మార్నింగ్ వాక్ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ప్రస్తావించారు. దానిలో భాగంగా ఈ కాలనీ నందు ఉన్న పార్కులను ఆధునికీకరణ చేయాలని అని అన్నారు.అలాగే ఒక పార్క్ కంపౌండ్ వాల్ కూలిపోయింది దానిని నిర్మించాలని కోరారు. కాలనీలలో ఉన్న బి.టీ.రోడ్ల స్థానంలో బ్లాక్ టాప్ రోడ్లు వేయాలని తెలిపారు. మరియు వర్షపునీరు పోవడానికి ఔట్ లేక ఇండ్లలోకి వరదనీరు రావడం జరుగుతుంది అని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పార్కులను తప్పకుండా ఆధునికీకరణ చేస్తామని,అలాగే నూతన రోడ్ల నిర్మాణం విషయంలో అధికారులతో చర్చించి నూతన రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. వర్షపునీరు పోవడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు



చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, కాలనీవాసులు భాస్కర్ చారి, బాబూరావు, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి కలిగి వివాహిత ఆత్మహత్య

**ఎల్‌బి నగర్, జూన్ 30(వార్త వేదిక సూర్య):** జీవితంపై విరక్తి కలిగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం బోడలదీన్నె గ్రామానికి చెందిన మల్గిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మమత(35) దంపతులు తన కుమార్తెతో కలిసి మనసురాబాద్ లోని ఆదిత్య నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. శ్రీనివాస రెడ్డి కారు డ్రైవర్ గా పనిచేస్తుండగా మమత కూరగాయల వ్యాపారం చేస్తుండేది. జూన్ 25 న సాయంత్రం 6 గంటల తర్వాత మమత తన పని ముగించుకుని ఇంటికి చేరింది. మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని తనకు పరిచయం ఉన్న వ్యక్తి కందుకూరి సురేష్ కు ఫోన్ చేసి చెప్పింది. వెంటనే సురేష్ మమత నివాసానికి చేరుకొని అదే ఇంట్లో నివాసం ఉండే కె. నరేష్ సహాయంతో తలుపులు తెరిచి చూడగా చీరతో ఫ్యానుకు ఉరేసుకొని కనబడింది. వెంటనే కిందకు దించి భర్తకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం పక్కనే ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం డాక్టర్ల సూచన మేరకు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ జూన్ 29 సాయంత్రం మమత మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

www.vaarthavedhikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోడీ విధానాలపై
# జూలై 2న ఏ.ఐ.వై.ఎఫ్ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయం ముట్టడి..



**మోత్కూరు, జూన్ 30(వార్త వేదిక సూర్య):** దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న భారత ప్రధాని నరేంద్రమోడి విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు ఏ.ఐ వై.ఎఫ్.జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ళ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలో సోమవారం నాడు విడుదల చేశారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోడీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ "కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని కోరారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు భారత్ పై అవాకులు, చెవాకులు పేలుతున్న ట్రంప్ మాటలను ప్రదాని మోడీ సైతం ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు.

భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమైయ్యారని తద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటని శేఖర్ రెడ్డి అన్నారు.. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు.

"మోదీ అమెరికా సందర్శించి నప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారని 'హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి ప్రజా దుర్వినియోగ కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప, భారత దేశంలో యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని ఆయన ధ్వజమెత్తారు. ట్రంప్ "ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు.

మోడీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదన్నారు. దేశాన్ని అమెరికా కు తాకట్టు పెట్టె విధంగా వ్యవహరిస్తున్న తీరుపై ఏఐవైఎఫ్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయం (హైదరాబాద్) జరిగే ముట్టడి కార్యక్రమానికి పిలుపు నిచ్చామని, రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువజన సంఘం శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ విడుదల కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్,సహాయ కార్యదర్శి పులకరపు మల్లేష్ ఏ.ఐ.వై.ఎఫ్.మండల అధ్యక్షుడు చిప్పలపల్లి ప్రశాంత్, సీపీఐ, ఏ.ఐ.వై.ఎఫ్.మండల నాయకులు తాడూరు లక్ష్మీ నర్సయ్య, గొలుసుల యాదగిరి, బత్తిని శ్రీనివాస్ సారగండ్ల వెంకన్న ,దాసోజు బిక్షమాచారి, సారగండ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలుకు పాల్పడుతున్న నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలను బ్యాన్ చేయాలి

### నిబంధనలకు విరుద్ధంగా స్టేషనరీ యూనిఫామ్ అమ్మకాలపై విద్యాశాఖ అధికారులు స్పందించాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్**




**భువనగిరి,జూన్ 30(వార్త వేదిక సూర్య):** అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ శ్రీ చైతన్య పాఠశాలలను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ స్టేషనరీ పేరుతో బుక్ స్టాల్ ఏర్పాటు చేసుకొని లక్షలాది రూపాయలు విద్యార్థులు తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్న ఈ విషయంపై సోమవారం పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం తుంగలో తొక్కి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు.

పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలినీ, విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు పేదల వర్గాల విద్యార్థులకు 25% పీజి రాయితీ ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఈ నిబంధనలను నారాయణ పాఠశాల నిర్వాహకులు ఏ కోశానా అమలు చేయడం లేదన్నారు. (జీవో నెంబర్ 42)2010 ప్రకారం డొనేషన్లు క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయకూడదని, ఆట స్థలం తప్పనిసరిగా మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు మీటర్లు ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ నిబంధన తుంగలో తొక్కి తముష్టానుసారంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ మాత్రం నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని, విద్యాశాఖ అధికారుల అనుమతులతోనే అదనపు ఫీజులు వసూలు చేస్తున్నామని బహిరంగంగా యాజమాన్యం చెప్పడం వెనక ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై దాడులు నిర్వహించి పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చెయ్యాలని లేనిపక్షంలో దాడులు తప్పవని హెచ్చరించారు. లిఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుల వంశీ,శివ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**భూదాన్ పోచంపల్లి, జూన్ 30(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలో , తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం, పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ టిపి ఇంజనీర్ విభాగం, వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, యశోద హాస్పిటల్, సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటక రూప, పద్మశాలి మహా జన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 500 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తడక రమేష్, గుర్రం శ్రవణ్ , జనరల్ సెక్రటరీ మాచర్ల రామచంద్రం , టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్, కార్యదర్శి ముసుకురి నరసింహ, టిపిపిఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు రూప సదాశివ గుంటక, మహిళా విభాగం ఏ పీఎస్ సెక్రటరీ జగన్నాథం , గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు శారద ప్రభాకర్, టి పిపి ఎస్ జనరల్ సెక్రటరీ మాడూ రి శశికళ, చిన్నకోట్ల స్వప్న రాజ్, టై అండ్ డై అసోసియేషన్ ప్రతినిధులు కర్నాటి బాలరాజు, కుడికాల రామనరసింహ, సురపల్లి రవి, భోగభానుమతి విష్ణు, అంకం మురళి, భారత బాలరత్నం, గంజి బాలరాజు, వనం దశరథ, సీత భవాని, వేముల నరేష్, సీత కృష్ణ,మంగళపల్లి రమేష్,రచ్చ భాస్కర్, సత్యనారాయణ, శంకరయ్య, పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిరసన దీక్ష



**రామన్నపేట,జూన్ 30(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలో గెస్ట్ హౌస్ ఎదురుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు రామన్నపేట మండల ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత నిరసన దీక్ష కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఈ సభకు అధ్యక్షత వహించగా ఎస్.కె చాంద్ ఉద్యమకారులకు పూలదండలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు.అంజన్న మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలము 25 వేల రూపాయలు పెన్షన్ అంశమును మేనిఫెస్టోలో చేర్చినారు తక్షణమే తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి గుర్తింపు కార్డులు పించన్లు ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్.కెచాంద్ మాట్లాడుతూ రామన్నపేట మండలం అంటే తెలంగాణ ఉద్యమకారులకు పుట్టినిల్లు లాంటిదని నాడు తెలంగాణ ఉద్యమం కొరకు పోరాటం చేసిన వారు నేడు కొంతమంది అమరులు అయినారు వారికి కూడా ప్రభుత్వం వారి యొక్క డిమాండ్లను నెరవేర్చాలని మండల వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి ఉద్యమం అనంతరం నష్టపోయిన ఉద్యమకారులకు చనిపోయిన ఉద్యమకారులైన నారపాక మల్లయ్య ,సాల్వేర్ వెంకటేశం మహ్మద్ అలీ, రషీద్, కళింగ రాజు మోటే అంజన్న గడ్డం స్వామి ఏలూరు కుమారస్వామి తదితర కుటుంబాలను గుర్తించిలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, సీనియర్ తెలంగాణ ఉద్యమ నాయకులు గంగాపురం యాదయ్య తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు నియోజకవర్గ సాధన సమితి నాయకులు రెబ్బాసు రాములు మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని రామన్నపేటలో 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల శంకర్ రామన్నపేట బోగారం మాజీ ఉపసర్పంచ్ ఉద్యమ నాయకులు ఎండి ఇమామ్ సాబ్ ఉద్యమ నాయకులు ఎండి యాకూబ్ ఆముదం శ్రీను మేడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రుణమాఫీ సమాచారాన్ని
# ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకండి



**భూదాన్ పోచంపల్లి, జూన్ 30(వార్త వేదిక సూర్య):** రుణమాఫీకి సంబంధించిన సమాచారాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వవద్దని కోరుతూ చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో నాయకులు జిల్లా చేనేత జోలి శాఖ ఏడి శ్రీనివాసరావు ను కలసి వినతి పత్రం అందజేశారు. స్థానిక కెనరా బ్యాంక్, ఎస్బిఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్లను కలిసి మెమో రాండం సమర్పించారు . నిజాయితీగా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని జాబితాలు ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్ , జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం, నాయకులు ఈలే బిక్షపతి, వేషాల మురళి , గంజి కృష్ణ, జోగు శ్రీనివాస్ ,ఆ టిపాముల మహేందర్ , వడ్డేపల్లి విష్ణు, సీత కృష్ణ, ఏలే శ్రీను, మసనం రాములు తదితరులు పాల్గొన్నారు.






# మృతుడి కుటుంబానికి చెక్కు అందజేత

**మోటకొండూర్,జూన్ 30(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి మూటకొండూర్ మండల కేంద్రంలో కాటపల్లి గ్రామంలో ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ ప్రైవేట్ లిమిటెడ్ లో గత రెండు నెలల క్రితం ప్రమాద శాత్తు బాంబు పేలుడు జరిగింది. బాంబు పేలుడులో మోటకొండూర్ గ్రామానికి చెందిన చాందోజు దేవి చరణ్ అక్కడే మరణించడం జరిగింది. దేవి చరణ్ కుటుంబానికి ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున 50 లక్షల రూపాయల చెక్కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఆపరేషన్ దుర్గ ప్రసాద్, జనరల్ మేనేజర్ రాఘువీర్, కాంట్రాక్టర్ పచ్చిమట్ల మధు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య ,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ ,బిఆర్ఎస్ నాయకులు భూమండ్ల యాదయ్య ,బోట్ల ప్రశాంత్, కొంతం వెంకటరెడ్డి ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

**భూదాన్ పోచంపల్లి, జూన్ 30(వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసినప్పుడు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఎంఈఓ ప్రభాకర్ అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండలం మెహర్ నగర్ పాఠశాల ఉపాధ్యాయుడు పులిచింతల శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిలో శ్రీనివాస్ రెడ్డి సేవలు అమోఘమని అన్నారు. అనంతరం విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు.



పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూచిత, ఉపాధ్యాయులు రేగటి రాజిరెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి టి యు శాఖ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు కృష్ణ, జిల్లా కార్యదర్శి రవికుమార్, మండల కార్యదర్శి బోయ శ్రీనివాస్ , మహిళా అధ్యక్షురాలు రాధిక, ఉపాధ్యాయులు సునీత చంద్రకళ, సబిత, గ్రామ కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి
# అందరూ సహకరించాలి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 30(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ను సరసమైన ధరలకు అందించి సహకరించాలని మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సంబంధిత యజమాన్యాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల నిర్మాణానికి సిమెంటు కంకర ఇనుము ఇటుకలు సంబంధించి సామాగ్రి ఇచ్చే విధంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్, ఎంపీ ఓ మసీద్, స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి, ఎం ఆర్ ఐ గుత్తా వెంకటరెడ్డి , పంచాయతీరాజ్ హౌసింగ్ ఏఈ దామోదర్ , మున్సిపల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 30/06/2025, సోమవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 15,52,807/-**

**శ్రీ స్వామి వారికి 864 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 43,200/- |
| ప్రధాన బుకింగ్ | - | 97,000/- |
| కైంకర్యములు | - | Nill |
| సుప్రభాతం. | - | 8,400/- |
| బ్రేక్ దర్శనం. | - | 63,300/- |
| వ్రతాలు | - | 40,800/- |
| వాహన పూజలు | - | 11,300/- |
| VIP దర్శనం | - | 1,05,000/- |
| ప్రచారశాఖ | - | 9,000/- |
| పాతగుట్ట | - | 11,580/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,22,500/- |
| యాదఋషి నిలయం | - | 59,620/- |
| సువర్ణ పుష్పార్చన | - | 29,348/- |
| శివాలయం | - | 6,700/- |
| శాశ్వత పూజలు | - | 18,501/- |
| పుష్కరణి | - | 500/- |
| ప్రసాదవిక్రయం | - | 5,58,650/- |
| లాకర్స్ | - | 340/- |
| అన్నదానం | - | 10,782/- |
| విమాన గోపురం | - | 2,56,286/- |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | Nill |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## కోరటికల్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా కందటి దశరథరెడ్డి ఎన్నిక

**ఆత్మకూరు (ఎం), జూన్ 30(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కొరటికల్ గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా కందటి దశరథరెడ్డిని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డైరెక్టర్లుగా చిన్నం యాదగిరి, పన్నాల ఎల్లారెడ్డి, కట్టెకోల చిన్న యాదయ్య, చామకూర వెంకటయ్య, చిన్నం ముత్యాలు, బస్వ శంకరయ్య, చుంచు చంద్రయ్య, రంగు వెంకటయ్య, లగ్గాల శంకరయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చుంచు మల్లయ్య, శ్రీరాముల భవనాబుషి, బుడిగె వెంకటయ్య, చామకూర వెంకటయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ చిరబోయిన స్వామి యాదవ్, మామిడి నర్సిరెడ్డి, కోల నరేష్, చుంచు బాలరాజు, చుంచు నాగరాజు, రంగు మల్లయ్య, జోగు నర్సయ్య ,చుంచు నర్సయ్య, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, కొమురెల్లి మల్లారెడ్డి, పాల సంఘం సంఘం సెక్రెటరీ గజ్జెల్లి వినయ్, మబ్బు సోమయ్య, లగ్గాల నరహరి, బెజ్జరబోయిన మురళి, రంగు వెంకటయ్య, చిన్నం లక్ష్మయ్య, ఎలిమినేటి యాదగిరి, సయ్యద్ అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్త వేర్వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి

**మోత్కూరు, జూన్ 30 (వార్తా వేదిక సూర్య):** తడి, పొడి, హానికరమైన వేర్వేరు చేసి పురపాలిక సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ కే.సతీష్ కుమార్ కోరారు. సోమవారం నాడు మున్సిపల్ పరిధిలోని 7వ, వార్డులో 100 ప్రణాళికలో



భాగంగా తడి, పొడి హానికరమైన చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, వార్డు అధికారి జి .శ్రీనివాస్, ఆర్. పి.లు పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంరక్షణపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**మోత్కూరు, జూన్ 30 (వార్త వేదిక సూర్య):** వయోవృద్ధులపై వేధింపులు సంరక్షణ అనే అంశం పై సోమవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోటీలో గెలిచిన ప్రథమ, ద్వితీయ విద్యార్థులకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బహుమతులతో



పాటు ప్రశంసా పాత్రలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జసిస్ట్ ప్రభ లెక్చరర్లు విజయలక్ష్మి, మంజుల, లావణ్య, కడారు నర్సింహ్మా రెడ్డి నిర్వాహకులు సూరోజు, భాస్కరచారి, అవిశెట్టి అవి లిమల్లు, యమగాని బుగ్గయ్య పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డినీ కలిసిన ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి

**నాంపల్లి జూన్ 30(వార్త వేదిక సూర్య):**
మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి ని హైద్రాబాద్ లోని తన నివాసంలో నాంపల్లి మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్



రెడ్డి మండల బి ఆర్ ఎస్ నాయకులు, బొల్లంపల్లి వెంకటేశ్వర్లు , ఇట్టేం వెంకటరెడ్డి గారు,నడింపల్లి యాదయ్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.







# కనీస వసతులు లేని గురుకుల పాఠశాల కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- సోమవారం ప్రచురించిన వార్త వేదిక సూర్య" దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించి ఆ పాఠశాల, కళాశాలను పరిశీలించిన సీపీఎం నాయకులు..
- గురుకుల పాఠశాల, కళాశాలలో, కనీస వసతులు కల్పించాలి
- విద్యార్థులను ఇబ్బందుల గురిచేస్తున్న గురుకుల పాఠశాల, కళాశాల యజమాన్యంపై తీసుకోవాలి:సిపిఎం డిమాండ్

**మోత్కూరు,జూన్ 30(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండల కేంద్రంలోని ఎస్సి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల హాస్టల్ లో కనీస వసతులు కల్పించాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు కనీస వసతులు లేని గురుకుల పాఠశాల, కళాశాలపై చర్యలు తీసుకోవాలి ప్రచురించిన వార్త వేదిక సూర్య దినపత్రిక లో ప్రచురించిన వార్తకు సిపిఎం మండల పార్టీ నాయకులు స్పందించారు. సోమవారం నాడు ఆ పార్టీ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి సమస్యలను తెలుసు కున్నారు. అనంతరం బొల్లు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థుల



బాత్ రూమ్ లు మరుగు దొడ్లలను, నల్లాలు కూడా సరిగా లేక విద్యార్థులు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హాస్టల్ గదుల్లో ప్యాన్లు లేకపోవడం స్విచ్ బోర్డులు పూర్తిగా కాలిపోయి పనిచేయడం లేదని తెలిపారు. స్లాబ్ నుండి నీళ్లు కారుతున్నాయని రెండు రూమ్ లకు తలుపులు కూడా లేవని, కిటికీలకు రెక్కలు లేక దోమలతో పిల్లలు అనారోగ్యం పాలు అయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక పక్కన ప్రహరీ గోడ లేకపోవడం వల్ల పక్కనే పంటాపొలాలు ఉన్నందున కప్పలు, పాములు వచ్చే అవకాశం ఉండటం తోపాటు విద్యార్థులకు రక్షణ లేదని అన్నారు.

గురుకుల అన్ని వసతులు కల్పిస్తున్నామని ప్రభుత్వం పదే పదే ప్రకటనలు జారీ చేస్తున్న ఆచరణంలో అమలు చేయడంలో అమలు చేయడంలో రాష్ట్ర పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. స్థానికంగా ఉన్న ఈ సమస్యలను పరిష్కరించడంలో పాఠశాల , కళాశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల నాయకులు పిట్టల చంద్రయ్య, కందుకూరి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సమాన హక్కులు వినియోగించుకోవాలి : ఆర్డీవో కృష్ణారెడ్డి

**మోత్కూరు,జూన్ 30 (వార్తా వేదిక సూర్య):**
ఎస్సీ,ఎస్టీలు కులాలు చెందిన ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించే తమ హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని యాదాద్రి భువన గిరి ఆర్డీవో కృష్ణారెడ్డి కోరారు. సోమవారం నాడు మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 6వ, వార్డులో పౌర హక్కుల దినోత్సవం తహాశీల్దార్ జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో అనేకమంది ఎస్సీ ఎస్టీల కోసం నిరంతర కృషి చేస్తున్న జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్‌ను అభినందించారు.

జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ ఎస్సి ఎస్టీ షెడ్యూల్ కులాలకు ప్రజలు చైతన్య వంతులై అన్ని రంగాలల్లో రాణించాలన్నారు.చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇతర కులాల వారు ఎవరైనా కుల వివక్షత చూపినట్లయితే చట్టపరమైన తీసుకోవడంతోపాటు బాధితులకు ప్రభుత్వ పక్షాన పరిహారం కూడా ఇస్తామని తెలిపారు. అనంతరం



ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తిరుమలేష్ ఏర్పాటుచేసిన సహాపంక్తి భోజనాలను. గ్రామస్తులు అందరితో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు సి.ఐ.వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ కమిషనర్ కె. సతీష్, ఎంపిడిఓ బాలాజీ, , ట్రైనింగ్ ఎస్.ఐ నోయల్ రాజ్, హెచ్ డబ్ల్యు ఓ. రాజాలు బాయి, ఆర్ ఐ సుమన్, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, నాగమణి,



ఆయా శాఖల అధికారులు, అంగనవాడి టీచర్లు,ఆశ వర్కర్లు లలిత, రేణుక, గ్రామస్తులు గడ్డం నర్సింహ్మ, జిట్ట సోమయ్య, జంగ నాగయ్య, కందుకూరి ప్రకాష్, దాసరి కనుకయ్య, జిట్ట చిత్తయ్య, వంగాల రాములు, జిట్ట సాయి కుమార్, దాసరి నరేష్, దాసరి నవీన్ కుమార్, బుశిపాక సతీష్,, గడ్డం స్వామి, చిప్పలపల్లి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు టు వలిగొండ బస్సు ప్రారంభం

**మోటకొండూర్,జూన్ 30(వార్త వేదిక సూర్య):**
ఆలేరు నుండి వలిగొండ వరకు ఆర్టీసీ బస్ సేవలు నేడు మొదలయ్యాయి. గతంలో ఆలేరు నుండి నల్లగొండ వరకు నడిచిన బస్సు సేవలు నిలిపివేశారు.దింతో పరిసర ప్రాంతాల ప్రజలు మండల కేంద్రానికి,నియోజకవర్గ కేంద్రానికి వెళ్ళడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.బస్సు సేవలు మళ్ళీ ప్రారంభించాలని ఇటీవలి గ్రామస్తులు,పలు పార్టీల నేతలంతా ఆర్టీసీ అధికారులు కలసి వినతి పత్రాలు ఇవ్వడం,ప్రజా ప్రతినిధులు కు విన్నవించడం,ధర్నా లు చేయడం వంటి పలు రకాల కార్యక్రమాలు చేపట్టారు . ఎట్టకేలకు స్పందించిన అధికారులు నేడు ఆలేరు నుండి వలిగొండ కి రోజూ రెండు ట్రిప్పులు నడిచేలా బస్సు సేవలు ప్రారంభించారు.హా బస్సు నేడు ముత్తి రెడ్డి గూడెం రాగానే గ్రామస్తులు అంత కల్సి బస్సుకు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు, అనంతరం డ్రైవర్ కండక్టర్ని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బస్సు ఏర్పాటుకు కృషి చేసిన ప్రజాప్రతినిలకు పలు పార్టీల నాయకులకు ఆర్టీసీ



అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈరగాని శ్రీనివాస్ గౌడ్ , ఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్ మాదిగ, బి ఎస్పీ



నియోజకవర్గ ఇన్చార్జ్ గంధ మల్ల లింగస్వామి ,మండల కాంగ్రెస్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచులు ఆడెపు విజయస్వామి, మల్గా ఎట్టమ్మ ,ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ నూనె ముంతల సంతోష్, గంధమల నరసింహ, మల్గ సిద్దులు, ఓర్సు యాదగిరి, గంధమల్ల పాండు, సకినాల రవి ,ఏకు సంజీవరెడ్డి, గాదగాని వెంకన్న ,వేముల యాదగిరి, బండి వెంకన్న, గంగారబోయిన రమేష్, ఆలకుంట్ల శేఖర్, మంచాల సత్యనారాయణ, గజ్జెల్లి స్వామి, బచ్చే రాములు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## - డిగ్రీ కళాశాలలో లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 30(వార్త వేదిక సూర్య):**
విద్యార్థి దశ నుంచే చెడు వ్యసనాలకు, అలవాట్లకు దూరంగా ఉండాలనీ అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సంద ర్భంగా సోమవారం నాడు రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎండీ.రహమత్ ఖాన్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి అతిథులుగా రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ.మజీద్, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, లా అండ్ ఆర్డర్ సబ్ ఇన్స్పెక్టర్ పి.మల్లయ్య, ఎక్సైజ్ ఎస్ఐ శివ కృష్ణలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి



ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాజం మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతుగా వారు మారి పక్క వారిని మార్చే విధంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్ల వల్ల కుటుంబాలు రొడ్డుపాలు చేయవద్దని, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకునే ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల




గణేష్, కానుగంటి శ్రీశైలం, కళాశాల వైఎస్ ప్రిన్సిపాల్ వేంకటేశ్వర రావు, అకాడమిక్ కో ఆర్డినేటర్ జెసి.బాబు, ఎన్ సిసి కో ఆర్డినేటర్ డాక్టర్ రాచమల్ల శ్రీను, అధ్యాపకులు డాక్టర్ వెంకన్న గౌడ్, డాక్టర్ కృష్ణ కౌండిన్య, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లక్ష్మి నీలిమ, డాక్టర్ సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.అనిత, డాక్టర్ రత్నమావిల్య, డాక్టర్ బ్రహ్మం, ఎక్సైజ్, సివిల్ పోలీస్ సిబ్బంది, ఎన్ సిసి విద్యార్థులు, విద్యార్ధిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు

**భువనగిరి/కలెక్టరేట్/వార్తా వేధిక సూర్య:**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 86 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 54, జిల్లా పంచాయతీ శాఖ 8, జిల్లా వ్యవసాయ శాఖ 4, ఈ ఈ ఇరిగేషన్ 3, జిల్లా సంక్షేమ శాఖ 3, హౌసింగ్ 2, కోపరేటివ్ 2, విద్యాశాఖ 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 2, ఎస్సీ కార్పొరేషన్ 2, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఎస్సీ సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ శాఖ లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్క రించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర



మంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**14700 రూపాయలు అందజేసిన బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు**

**రామన్నపేట, జూన్ 30(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు అండగా నిలిచారు.గ్రామానికి చెందిన నోముల రవి వర్మ (యాదయ్య ) ఇటీవల మృతి చెందారు.వారి కుటుంబానికి చేయూత గా 14700 రూపాయలు సోమవారం వారి భార్య కు బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షులు నోముల స్వామి ప్రధాన కార్యదర్శి ముత్యాల శివకుమార్, ఉపాధ్యక్షులు చిప్పలపల్లి స్వామి, నోముల శ్రీరాములు, ముత్యాల సాయిలు, చిప్పలపల్లి లక్ష్మయ్య, నోముల లింగయ్య,నోముల రామలింగయ్య, నోముల సుదర్శన్,నోముల లక్ష్మణ్, చిప్పలపల్లి రవీందర్, నోముల మురళి, చిప్పలపల్లి రాములు,నోముల నరేష్, నోముల యాదగిరి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో..

**మోత్కూరు, జూన్ 30 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా నగర్ లో నిర్వహిస్తున్న అంగన్ వాడీ కేంద్రాన్ని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి సోమవారం నాడు అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో



అంగన్ వాడీ పిల్లలకు ,గర్భిణీ స్త్రీలకు, అంద వల్సిన పౌష్టికాహారం , పాలు, ఆరోగ్యకరమైన సేవలు సరఫరా ఏలా జరుగుతుందో అరా తీశారు. గర్భిణి నమోదైన ,గర్భిణీలకు కావాల్సిన పోషకాహారం, వైద్య సేవలు, అందుతున్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని వసతి స్థితిగతులను సూపర్ వైజర్ ను అంగన్ కేంద్రాలలో లక్షా సమూహాలను నాణ్యమైన సేవలు అందించవల్సిన అవసరం ఉందని , ఏమే లోపాలు వస్తే వాటిని వెంటనే సరి చేయ వల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఏ. డి. శ్యాంసుందర్, తహాశీల్దార్ పి.జ్యోతి,అంగన్ వాడీ సూపర్ వైజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డీసీసీబీ చేర్మెన్ మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**ఆత్మకూరు (ఎం),జూన్ 30(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన ప్యాక్స్ డైరెక్టర్ నార్కట్పల్లి మల్లమ్మ వారి కుటుంబ సభ్యులు గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్



పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు భాష బోయిన ఉప్పలయ్య జనరల్ సెక్రెటరీ పంజాల వెంకటేశ్వర్లు డైరెక్టర్లు రామచంద్రు పుట్ట నిర్మల శ్రీరాములు ఎండి మైబూబ్ వనం యాదయ్య గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి బస్టాండులో ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం..

**వృద్ధురాలిపై వెళ్లిన బస్సు**

**దేవరకొండ,జూన్ 30 (వార్తా వేదిక సూర్య):** సోమవారం రోజు మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఆర్టీసీ బస్టాండ్ కొండమల్లేపల్లి యందు కల్వకుర్తి గ్రామం పెద్దవూర మండలం కు చెందిన ముదిరెడ్డి ప్రమీల భర్త ముత్తారెడ్డి వయసు 72 సంవత్సరాలు అను మహిళ బస్సు ఎక్కుచుండగా ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగంగా ఆజాగ్రత్తగా నడిపి బస్సును రివర్స్ తీయగా సదరు మహిళ కింద పడినది అదేవిధంగా బస్సు డ్రైవర్ బస్సును ముందుకు నడపడం వలన బస్సు టైరు మహిళ ఎడమ కాలు పై నుండి వెళ్లి తీవ్ర రక్త గాయాలైనవి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి దేవరకొండ తరలించి తదనంతరం మెరుగైన చికిత్స



నిమిత్తం హైదరాబాద్ తరలించి చికిత్స అందిస్తున్నారు ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ పైన బాధితురాలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం..

**సిపిఎం పార్టీ చేసే ప్రజా పోరాటాలకు మద్దతు ఇవ్వండి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

**చౌటుప్పల్, జూన్ 30 (వార్త వేదిక సూర్య):** ఎండి జాంగిర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న సిపిఎం పార్టీకి ప్రజలు మద్దతు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో చౌటుప్పల మండల జనరల్ బాడీ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ గారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల సాధన కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని ప్రజా సమస్యల పరిష్కారమే తా వరకు పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు చౌటుప్పల మండలంలో నీ 26 గ్రామపంచాయతీ లు 26 గ్రామాలలో లోని ప్రతి వార్డులో ప్రజలను కలిసి ఇంటింటి సర్వే ద్వారా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం డివిజన్ మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ప్రజా సమస్యల పరిష్కారం కొరకై పోరాడాలని అన్నారు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లు మహిళలకు 2500 ఇవ్వకపోవడం వలన ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని అన్నారు అంతే కాకుండా చౌటుప్పల్ మండలం కేంద్రం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని మౌలిక వసతుల కల్పనలో పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు.




గత సాధారణ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా శివన్న గూడెం రిజర్వాయర్ నిర్మాణం, నత్త నడకన నడుస్తుందని ఆ ప్రాజెక్టును నిధులు కేటాయించి తక్షణమే పూర్తి చేయాలని నారాయణపురం చౌటుప్పల మండలాలకు నీరు అందించాలని వారన్నారు చౌటుప్పల మండల కేంద్రంలో , 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, తొందరగా పూర్తి పూర్తిచేసి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని వారు అన్నారు రానున్న రోజుల్లో మండలంలో ప్రతి సమస్యను గుర్తించి వాటి సాధన కోసం జరిగే ప్రజా పోరాటాలలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగాదేవి సైదులు గడ్డం వెంకటేశం



మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొజ్జ బాలయ్య తడక మోహన్ చింతల సుదర్శన్ బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్ కొండే శ్రీశైలం చేన్నబోయిన వెంకటేశం జక్కిడి దేవేందర్ రెడ్డి చెరుకు లక్ష్మమ్మ ఏ సంజీవ సీనియర్ నాయకులు జక్కిడి రాంరెడ్డి శాఖా కార్యదర్శులు రత్నం శ్రీకాంత్ జక్కిడి రమణారెడ్డి బాలగోని బాలరాజు కొంతం శ్రీనివాస్ రెడ్డి గుండ్ల మహేష్ బి నరేష్ ఇ టబోయిన శేఖర్ నేరేడు మహేష్ జక్కిరెడ్డి బాల్ రెడ్డి యాట బాలరాజు కస్తూరి లింగస్వామి కృష్ణారెడ్డి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





# విధినిర్వహణ పట్ల చిత్తశుద్ధి ఉండాలి

**యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

**ఉద్యోగ విరమణ పొందిన చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ నరసింంహారెడ్డి అభినందన సభకు హాజరైన కలెక్టర్**

**చౌటుప్పల్, జూన్ 30 (వార్త వేదిక సూర్య):** సమస్యల పట్ల అవగాహన, విధి నిర్వహణలో చిత్తశుద్ధి ఉంటే ప్రజాభిమానం పొందగలుగుతామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. చౌటుప్పల్ మునిసిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తూ ఇక్కడే ఉద్యోగ విరమణ పొందిన కోమటిరెడ్డి నరసింహారెడ్డికి స్థానిక ఎస్ఎంరెడ్డి గార్డెన్ లో సోమవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నరసింహారెడ్డి వీడీవో గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి 37 ఏళ్లలో మున్సిపల్ కమిషనర్ స్థాయికి ఎదిగి... చిన్నపాటి రిమార్కు కూడా లేకుండా ఉద్యోగ విరమణ పొందడం ప్రశంసనీయమని కొనియాడారు. చౌటుప్పల్ లో గత వేసవిలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న సమయంలో సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ.. ప్రజాప్రతినిధులతో సఖ్యతతో ఉంటూ తాగునీటి సమస్య పరిష్కారంలో నరసింహారెడ్డి చూపిన చొరవ, చేసిన కృషి అభినందనీయమన్నారు. కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి సైతం సెక్రటేరియట్ లో పని చేసిన తన అనుభవాన్ని ఉపయోగించి ఇక్కడి ప్రజా సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన కోమటిరెడ్డి నరసింహారెడ్డి–లక్ష్మీ దంపతులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కర్ రావులు భారీ గజమాలతో సత్కరించి అభినందించారు.

**ఇందిరమ్మ ఇళ్లకు నిధుల కొరత లేదు**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధుల కొరత లేదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ఫోకస్ పెంచాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బేస్ మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేసుకున్న వెంటనే సమాచారం ఇస్తే సిబ్బంది అక్కడికి వచ్చి రికార్డు చేస్తారని కలెక్టర్ తెలిపారు. బేస్ మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం డబ్బులు వారి వారి అకౌంట్లలో డబ్బులు పడతాయన్నారు. బేస్ మెంట్ నిర్మాణం పూర్తయితే రూ.1 లక్ష, గోడలు పూర్తి చేస్తే రూ.2లక్షలు, స్లాబ్ పోస్తేరూ.1 లక్ష, గృహప్రవేశం నాటికి రూ. 1 లక్ష మొత్తం రూ.5 లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెల్లిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. చౌటుప్పల్ పురపాలిక లో మొత్తం 300 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని.. 60 శాతం వరకే ఇళ్ల నిర్మాణానికి లబ్దిదారులు ముందుకొచ్చారని కలెక్టర్ తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. వార్డు అధికారులు ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ. భాస్కర్ రావు, నూతన మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, విశ్రాంత ఆర్డీవో మహేందర్ రెడ్డి, రామదుర్గా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, చింతల దామోదర్ రెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఎంపీడీవో సందీప్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మంజుల, మహమ్మద్ బాబా షరీఫ్, బొడిగె బాలకృష్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ పోచంపల్లిలో రిలే నిరాహార దీక్షలు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 30(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వం చేనేత కార్మికులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం భూదాన్ పోచంపల్లి లో పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంన చేనేత నాయకుడు కొంక లక్ష్మీనారాయణ సోమవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల రుణమాఫీకి ప్రభుత్వం జీవో జారీ చేసిన నేటికీ రుణమాఫీ చేయక నిబంధనల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. జియో ట్యా గ్ కలిగిన అర్హులైన చేనేత కార్మికులకు చేనేత సహకార సంఘం లో నూతనంగా సభ్యత్వాలు ఇచ్చిన తర్వాతే సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని, త్రిఫ్ట్ పథకంలో అర్హులైన వారు చాలామంది ఉన్నారని, వారందరికీ న్యాయం చేయాలని కోరారు. అభయ హస్తం పథకంలో అందరికీ యారన్ సబ్సిడీ ఇవ్వాలని , అర్హులైన వారందరికీ కొత్తగా జియో ట్యాగ్ నెంబర్లు తక్షణమే ఇచ్చి ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూర్చాలని కోరారు . దీక్షకు మద్దతుగా రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షుడు చింత కింది రమేష్ , మాజీ కౌన్సిలర్ గుండు,మదు , సిపిఐ పట్టణ కార్యదర్శి మిరియాల కృష్ణమూర్తి, బిఆర్ఎస్ నాయకులు కుడికాల బలరాం, చింతకింది కిరణ్, సీత శ్రవణ్, గుండు ప్రవీణ్, పా ట్టబత్తిని ధనంజయ,



పగిడిమర్రి రాజు, సిద్ధగోని ప్రభాకర్ , సీత చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు తగ్గించాలి : ఏఐఎస్ఎఫ్

**మునుగోడు, జూన్ 30(వార్త వేదిక సూర్య):** మండలంలో నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులను తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమవారం మండల విద్యాధికారి గారినీ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ మండల అధ్యక్షులు గోపగోని ఉదయ్ మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక పీసులను వసూలు చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం ప్రకారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులచే కమిటీలు వేసి ఫీజులు నిర్ణయం చేయాలన్నారు. కానీ ఏ ఒక్క పాఠశాలలో కూడా తల్లిదండ్రుల కమిటీలు వేయడం లేదన్నారు. అట్లాగే సీబీఎస్ఈ పాఠ్యాంశాలు బోధించకుండా తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ దాని పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.అలాంటి పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాలలో ఆట స్థలం ఉండాలని, అర్హత గల టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు.పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అమ్ముతున్న టువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాగరాజు,శివ,పవన్ పాల్గొన్నారు.






## నల్గొండ డిసిసి అధ్యక్ష పదవి ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలి

**ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి**

**రామన్నపేట,జూన్ 30(వార్త వేదిక సూర్య):** ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండేటి మల్లయ్య కు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని సోమవారం ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేయడంతో పాటు గతంలో జడ్పిటిసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .తరువాత నకిరేకల్ పార్టీని భుజ స్కందాలపై మోస్తూ ,ఎన్నో సేవలు చేశారు. గత ఎన్నికల్లో నకిరేకల్ నుండి కాంగ్రెస్ టికెట్ ఆశించారు కానీ జరగలేదు. దాంతో అధిష్టానం రానున్న రోజుల్లో సముచితమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఇచ్చిన నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం పనిచేశారు .మూడున్నర దశాబ్దాలుగా అతను కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు .ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొండేటి మల్లయ్య కు డిసిసి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి కోరారు.

## 'యానిమల్'ని మించి వీరమల్లు విలన్..

# తీర్చిదిద్దిన జ్యోతికృష్ణ?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి.

'హరి హర వీరమల్లు' చిత్రానికి సంబంధించి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఇది పవన్ కళ్యాణ్ మొదటి పాన్ ఇండియా సినిమా కావడం విశేషం. అలాగే పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ కనిపించని విధంగా



మొదటిసారి చారిత్రక యోధుడి పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇక 'యానిమల్' సినిమాలో తనదైన నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. 'హరి హర వీరమల్లు'లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్ర పోషిస్తుండటం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు.

నిజానికి బాబీ డియోల్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను ప్రారంభంలోనే చిత్రీకరించారు. కానీ, 'యానిమల్'లో బాబీ నటనను చూసిన తర్వాత దర్శకుడు జ్యోతి కృష్ణ 'హరి హర వీరమల్లు'లో ఆయన పాత్రను పునః రచించాలని నిర్ణయించుకున్నారు. ఆ పాత్రను సరికొత్తగా తీర్చిదిద్ది, మరింత శక్తివంతంగా మలిచారు.

"యానిమల్ చిత్రంలో బాబీ డియోల్ నటన అద్భుతం. పాత్రకు సంభాషణలు లేకపోయినా, హావభావాల ద్వారానే భావోద్వేగాలను వ్యక్తపరిచిన ఆయన అసమాన ప్రతిభ ఆశ్చర్యపరిచింది. అందుకే మా సినిమాలో కూడా ఆయన పాత్ర కోణాన్ని మార్చి, పూర్తిగా సరికొత్త రూపం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను" అని జ్యోతి కృష్ణ అన్నారు.

జ్యోతి కృష్ణ దర్శకత్వ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్ని విభాగాల్లో తనదైన ముద్ర వేస్తున్నారు. బాబీ డియోల్ పోషించిన ఔరంగజేబు పాత్ర విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బాబీ డియోల్ నటనలోని భావోద్వేగ లోతును తీసుకురావడం కోసం.. ఆ పాత్రను ఎంతగానో మెరుగుపరిచారు. జ్యోతి కృష్ణ దిద్దిన మెరుగులతో ఔరంగజేబు పాత్ర మరింత బలంగా, ఆకర్షణీయంగా మారింది. యానిమల్ తర్వాత బాబీ డియోల్ సరికొత్త స్టార్‌డమ్ చూశారు.

ఆ స్టార్‌డమ్ కి న్యాయం చేయడానికి మరియు ఆయనపై ఉన్న అంచనాలను అందుకోవడానికి ఔరంగజేబు పాత్రకు మరింత ఆకర్షణీయమైన ఆర్క్ అవసరమని జ్యోతి కృష్ణ భావించారు. అందుకే ఆ పాత్ర వ్యక్తిత్వం, నేపథ్య కథ, ఆహార్యం వంటి అంశాల్లో కీలక మార్పులు చేశారు.



## మాస్, క్లాస్ కలిసిన

# మేకోవర్‌లో "కె-ర్యాంప్"

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " కె-ర్యాంప్". కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న 11వ చిత్రమిది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " కె-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. కిరణ్ అబ్బవరం లుంగీ కట్టులో మాస్, క్లాస్ కలిసిన మేకోవర్ లో ఆకట్టుకుంటున్నారు. బ్యాక్ గ్రౌండ్ లో మందు బాటిల్స్ తో డిజైన్ చేసిన లవ్ సింబల్ కనిపిస్తోంది. K-ర్యాంప్" కిరణ్ అబ్బవరం కెరీర్ లో మరో ఫ్రెష్ అటెంప్ట్ అవుతుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.

# థాంక్యూ డియర్ అంటూ వి.వి.వినాయక్



మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రలో కనిపిస్తూ వీర శంకర్ , నాగ మహేష్ , రవి ప్రకాష్ , ఛత్రపతి శేఖర్ , బలగం సుజాత , సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు ఈ చిత్రంలో పోషించనున్నారు. సుభాష్ ఆనంద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా పి ఎల్ కే రెడ్డి డిఓపిగా పనిచేశారు. కాగా సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ ఈ చిత్ర టీజర్ ను లాంచ్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వివి వినాయక్ మాట్లాడుతూ... "రియల్ స్టార్ శ్రీహరి కుటుంబం నుండి వచ్చిన ధనుష్ రఘుముద్రి హీరోగా, హెబ్బా పటేల్, రేఖా నిరోషా హీరోయిన్లుగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న థాంక్యూ డియర్ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. బాలాజీ నిర్మాతగా, శ్రీకాంత్ తోట దర్శకత్వంలో ఈ చిత్రం రానుంది. శ్రీహరి ఆశీర్వాదాలతో ధనుష్ భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను" అన్నారు.

హీరో ధనుష్ రఘుమూర్తి మాట్లాడుతూ... "మా థాంక్యూ డియర్ చిత్ర టీచర్‌ను విడుదల చేసిన డైనమిక్ డైరెక్టర్ వివి వినాయక గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆయన టీజర్ ను లాంచ్ చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉంది" అన్నారు.

# శివాజీ పుట్టినరోజు వేడుకలు



దశాబ్దాల పాటు తన చలనచిత్ర ప్రయాణంతో ఎంతోమంది మనసులలో చోటు సాధించి తన నటనతో, స్ఫూర్తితో ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తూ ముందుకు ప్రయాణం చేసే నటుడు శివాజీ పుట్టినరోజు వేడుకలను తెలుగులో చిత్ర పరిశ్రమ ఎంతో గర్వంగా వేడుక చేసుకుంటుంది. తన నటనతో, నటన శైలితో వివిధ రకాల పాత్రలు పోషిస్తూ తనదైన మార్క్ సృష్టించుకుని ఎన్నో చిత్రాల ద్వారా ప్రతి ఒక్కరికి ఎంతో దగ్గరగా ఫీల్ అయ్యే విధంగా పాత్రలను పోషిస్తూ ముందుకు సాగే వ్యక్తి శివాజీ. నటన పట్ల ఆయనకు ఉన్న ఆసక్తితో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన శివాజీ ఆ తరువాత మిస్సమ్మ, అదిరిందయ్యా చంద్రం, సందడే సందడి వంటి చిత్రాలను ప్రేక్షకులకు అందించి ఎంతో ఎంటర్టైన్మెంట్ ఇచ్చారు. అదేవిధంగా కొన్ని చిత్రాలలో తనదైన మార్కెట్ సృష్టిస్తూ మంచి క్యారెక్టర్లు కూడా చేశారు. ఇటీవలే కోర్టు చిత్రం ద్వారా మంగపతిగా ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయారు. ఆ చిత్రంలో శివాజీ క్యారెక్టర్ చూసిన వారంతా ఆయన నటనను ఎంతగానో కొనియాడారు. నేడు నటుడు శివాజీ పుట్టినరోజు సందర్భంగా ఆయన సొంత బ్యానర్ శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ నుండి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియా ద్వారా ఓ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.

## ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉన్న

# విజువల్ బ్యూటీ మూవీ "తమ్ముడు" - డైరెక్టర్ శ్రీరామ్ వేణు

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. "తమ్ముడు" సినిమా జూలై 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ శ్రీరామ్ వేణు.

– "తమ్ముడు" సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉంటాయి. ట్రైలర్‌లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం. సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దు అనుకున్నాం. ఒప్పుకుంటే యు బై ఎ సర్టిఫికెట్ ఇచ్చేవాళ్లు. సినిమాలోని ఎస్సెన్స్ ను సరిగ్గా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలనే కట్స్ లేకుండా ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఇది మా అందరి ఉమ్మడి నిర్ణయం. దిల్ రాజు ఒక్కరే ఈ డెసిషన్ తీసుకోలేదు. సినిమాలో అంతగా హింస లేదు. కొత్తగా వచ్చిన సెన్సార్ ఆఫీసర్స్ స్ట్రిక్ట్ గా ఉన్నారు. వాళ్లనూ తప్పు పట్టలేం. వారి గైడ్ లైన్స్ ప్రకారం వర్క్ చేస్తుంటారు.

– ఈ కథలో హీరోతో పాటు ఐదుగురు లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, దిత్య ముఖ్యమైన పాత్రలు చేశారు. హీరో అంటే ఇంత లెంగ్త్ ఉండాలి అనేది "తమ్ముడు"లో ఉండదు. హీరోతో పాటు ఐదుగురు వుమెన్ క్యారెక్టర్స్ బలంగా ఉంటాయి. విక్రమ్ లో కమల్ హాసన్ గారి క్యారెక్టర్ కథలో ఎలా ట్రావెల్ అవుతుందో అలా మా మూవీలోనూ ఉంటుంది. కథ ప్రకారమే తమ్ముడు టైటిల్ పెట్టాం.

– "తమ్ముడు" కథ విని దిల్ రాజు బడ్జెట్ గురించి ఆలోచించకుండా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. అంతకుముందు మా కాంబోలో ఐకాన్ మూవీ కోసం వర్క్స్ చేసుకున్నాం. ఆ తర్వాత ఈ మూవీ స్టార్ట్ చేశాం. ఈ కథకు సెట్ అయ్యే హీరో కోసం సెర్చ్ జరిగింది. నితిన్ బాగుంటాడని తీసుకున్నాం. ఓ దినపత్రికలో వచ్చిన ఆర్టికల్ స్ఫూరితో "తమ్ముడు" కథను సిద్ధం చేసుకున్నా.

– లయ పాత్ర కోసం ఒకప్పటి స్టార్ హీరోయిన్ ఒకరికి కథ చెప్పాను. ఆమెకు స్టోరీ, క్యారెక్టర్ నచ్చింది కానీ తన పర్సనల్ రీజన్స్ వల్ల నటించలేదు. అయితే మరోసారి ఇలాంటి క్యారెక్టర్ వస్తే తప్పకుండా నటిస్తానని చెప్పింది. ఆ తర్వాత లయ గారు ప్రాజెక్ట్ లోకి వచ్చారు. ఆమెది ఈ మూవీలో 90 డేస్ క్యారెక్టర్. తను బాగా సపోర్ట్ చేసి మూవీ ఫినిష్ చేసింది.– మన సినిమాల్లో ఫైట్స్ త్వరగా వచ్చి వెళ్తుంటాయి. మా సినిమాలో ఫైట్స్ ను ఎపిసోడ్స్ ఫీల్ ఉండేలా రూపొందించాం. ఈ ఫైట్ సీక్వెన్సులు మంచి ఇంపాక్ట్ ఉంటాయి. కథను కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కించాలనే ప్రయత్నిస్తుంటాను. ఒక్కో దర్శకుడికి ఒక్కో మార్క్ ఉంటుంది. నా స్క్రిప్ట్స్ లో ఫీమేల్ క్యారెక్టర్స్ కు ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటుంది. ఇప్పటిదాకా అలా చేస్తూ వచ్చాను.





# అల్లరి నరేష్ 'ఆల్కహాల్'

తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వైవిధ్యభరితమైన చిత్రాలతో సంచలన విజయాలను అందుకుంటోంది. హాస్య చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న అల్లరి నరేష్, వైవిధ్యభరితమైన చిత్రాలతోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అదే కోవలో మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడం కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో చేతులు కలిపారు. 'ఫ్యామిలీ డ్రామా' ఫేమ్ మెహర్ తేజ్ ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాని 'ఆల్కహాల్' అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. పోస్టర్ లో అల్లరి నరేష్ ఆల్కహాల్ లో మునిగిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇది భ్రమ, వాస్తవికత మధ్య జరిగే కథలా కనిపిస్తోంది.రుహాని శర్మ కథానాయికగా నటిస్తున్నారు. ప్రముఖ స్వరకర్త గిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.

## "బ్లాక్ నైట్" సాంగ్స్,

# ట్రైలర్ లాంచ్

శ్లోక ప్రొడక్షన్స్ బ్యానర్ పై వెంకటేశ్వర రావు నిర్మాతగా సతీష్ కుమార్ రచనా దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం బ్లాక్ నైట్. ఈ చిత్రానికి మధు కుమార్ సినిమాటోగ్రాఫర్ గా పని చేయగా విజయ్ బొల్లా సంగీతాన్ని అందించారు. ఈ చిత్రంలో అక్షయ్, మదన్ తదితరులు కీలకపాత్ర పోషించారు. త్వరలో విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర సాంగ్స్, ట్రైలర్ ను చిత్ర పరిశ్రమ పెద్దలు



లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నేను సాధారణంగా రైటింగ్ చేస్తూ ఉంటాను. అటువంటిది తొలిసారి అనుకోకుండా నిర్మాతగా మీ ముందుకు వచ్చాను. సినిమాకు సపోర్ట్ చేస్తూ వచ్చిన పెద్దలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమా కోసం పనిచేసిన దర్శకులు, నటులు ఆకాష్, మధన్ నా స్టూడెంట్స్. ఈ సినిమా అంతా రియల్ లొకేషన్ లో షూటింగ్ చేయడం జరిగింది. అలాగే యువత కోసం ఈ సినిమాలో మంచి పబ్ సాంగ్ పెట్టడం జరిగింది. ఈ సినిమాని అందరూ అభిమానించి మంచి విజయాన్ని అందజేస్తారని కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**